www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 25 సెప్టెంబరు 2024
5
ఏలూరు



ఇక ప్రతి సోమవారం గిరిజన దర్బార్

జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి

ప్రజాశక్తి - ఏలూరు, బుట్టాయగూడెం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిల్లో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' (మీ కోసం) నిర్వహిస్తున్నందున కెఆర్‌పురం ఐటిడిఎలో ప్రతి బుధవారం నిర్వహించే 'గిరిజన సమస్యల పరిష్కార కార్యక్రమం' కూడా ప్రతి సోమవారం నిర్వహించాలని నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. దీనివల్ల ఫిర్యాదుల పరిష్కారం సులభతరమవుతుందని పేర్కొన్నారు. ఏజెన్సీ మండలాల్లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు సదరు మార్పును గమనించి తమ సమస్యలను ప్రతి సోమవారం కెఆర్‌పురం ఐటిడిఎ వద్ద నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం)లో అందజేయాలని సూచించారు. ఏజెన్సీ మండలాల్లోని అధికారులు కూడా సదరు మార్పును గమనించాలన్నారు.

మద్యంలో సగం వాటా మాకే..!

మద్యం దుకాణాలపై గుత్తాధిపత్యం కోసం ప్రజాప్రతినిధులు ప్లాన్

లాటరీ ఎవరేయాలో సైతం వారే నిర్ణయిస్తారట

రెండు జిల్లాల్లో దాదాపు 400 వరకూ మద్యం దుకాణాలకు అవకాశం

లాటరీలో ఎక్కువ మంది పాల్గొనకుండా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి

లాటరీలో పాల్గొనాలనుకునే వ్యాపారులను గుర్తించి ముందుగానే ఫోన్లు

డెల్టాలోని ఓ ప్రజాప్రతినిధి కుమారుడు నిర్వాకంపై సర్వత్రా చర్చ



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

మద్యం పాలసీని మార్పు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో మద్యం దుకాణాలపై గుత్తాధిపత్యం కోసం ప్రజాప్రతినిధులు ప్రణాళికలు రచిస్తున్నారు. మద్యం దుకాణం ఎవరు దక్కించుకున్నా సగంవాటా తమకు ఇవ్వాల్సిందేనంటూ ఇప్పటి నుంచే హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. డెల్టాలోని ఓ ప్రజాప్రతినిధి కుమారుడు కొంతమంది వ్యాపారులకు ముందుగానే ఫోన్ చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రతిచోటా ఇదేవిధంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన మంత్రి మండలి సమావేశంలో గత ప్రభుత్వం అనుసరించిన మద్యం పాలసీని మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటి వరకూ ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు సాగాయి. ఇక నుంచి మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అక్టోబర్ 15వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు స్పష్టం చేసింది. దీంతో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మద్యం దుకాణాలు తమ కనుసన్నల్లో నడిచేలా వ్యూహాలు రచిస్తున్నారని సమాచారం. గతంలో లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించినప్పుడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 473 మద్యం దుకాణాలు ఉండేవి. జిల్లాల విభజన జరగడంతో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలోని 47 మండలాల పరిధిలో 400కుపైగా మద్యం దుకాణాలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. రెండు జిల్లాల్లో 14 నియోజకవర్గాలు ఉండగా తక్కువగా లెక్కించినా నియోజకవర్గ పరిధిలో 30 మద్యం దుకాణాలు ఏర్పాటు కానున్నట్లు అంచనా వేస్తున్నారు. మద్యం దుకాణాలపై ఆధిపత్యం తెచ్చుకుంటే ఐదేళ్లపాటు భారీగా సొమ్ము దండుకోవచ్చునని ప్రజాప్రతినిధులు ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.

లాటరీలోనూ సిండికేట్ విధానానికి ప్లాన్

కొత్త మద్యం పాలసీ ప్రకారం లాటరీ విధానంలో మద్యం దుకాణాల కేటాయింపు ఉంటుంది. లాటరీలో పాల్గొనేవారు రూ.రెండు లక్షలు నాన్ రిఫండబుల్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. లాటరీలో దుకాణం దక్కినా, దక్కకపోయినా ఆ సొమ్ము తిరిగివ్వరు. లాటరీలో ఎంత ఎక్కువమంది పాల్గొంటే అంత పెద్దమొత్తంలో సొమ్ము ప్రభుత్వానికి లభిస్తుంది. దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులకు కాలపరిమితి రెండేళ్లు ఉంటుంది. లైసెన్స్ ఫీజు కింద ఏడాదికి రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల వరకూ ఉండనుంది. జనాభా ప్రాతిపదికన దుకాణాల కేటాయింపు జరగనుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది. లాటరీలో ఎక్కువ మంది పాల్గొనకుండా సిండికేట్ విధానానికి ప్రజాప్రతినిధులు ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. మద్యం దుకాణాల లాటరీలో పాల్గొనాలని ఆలోచిస్తున్న వ్యాపారులను ముందుగానే గుర్తించి ప్రజాప్రతినిధులు వారికి తమ అనుయాయులతో ఫోన్లు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. దుకాణం ఎవరు దక్కించుకున్నా వ్యాపారంలో 50 శాతం తమకు ఇవ్వాలని వ్యాపారులకు ముందుగానే చెబుతున్నట్లు తెలిసింది. లేకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నట్లు చర్చ సాగుతోంది. ప్రజాప్రతినిధులు సిండికేట్ విధానంతో ముందుకు సాగితే లాటరీలో పాల్గొనే వారి సంఖ్య తగ్గిపోతుంది. దీంతో ప్రభుత్వానికి నాన్ రిఫండబుల్ ఫండ్ కింద వచ్చే ఆదాయానికి భారీగా గండిపడనుంది. గౌడ్ సామాజిక తరగతికి పదిశాతం దుకాణాలను కేటాయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఆ దుకాణాలు సైతం ఎవరికి రావాలో ప్రజాప్రతినిధులే నిర్ణయిస్తున్నట్లు చర్చ సాగుతోంది. మద్యం దుకాణాల ఆదాయంలో 50 శాతం ప్రజాప్రతినిధులకు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వ్యాపారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అబ్కారీ అధికారులు సైతం ప్రజాప్రతినిధుల ప్రణాళికలకు వంత పాడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ప్రభుత్వ ఆదాయానికి గండిపడటంతోపాటు మద్యం దుకాణాల వ్యాపారులు నిబంధనలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా రెచ్చిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ముందుగానే ప్రజాప్రతినిధుల జోక్యాన్ని అడ్డుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాకు..

మూడు నామినేటెడ్ పదవులు

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు మూడు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు లభించాయి. ఈ ముగ్గురు అనివార్య పరిస్థితుల్లో గత ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాల్సిన వారు కావడం గమనార్హం. మూడు పదవులు టిడిపి నేతలకే దక్కాయి. ముగ్గురు కూడా పార్టీ విధేయులుగా మంచి పేరు ఉంది. నామినేటెడ్ పదవులు దక్కిన ముగ్గురిని పలువురు నేతలు, కార్యకర్తలు అభినందించారు.

ఎపిఐఐసి ఛైర్మన్‌గా మంతెన రామరాజు

దరాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి ఛైర్‌పర్సన్‌గా పీతల సుజాత

ఎపి ట్రైకార్ ఛైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు



పీతల సుజాత



మంతెన సీతారాం



బొరగం శ్రీనివాస్

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి మాజీ ఎంఎల్ఎ, మండలంలోని కలవపూడి గ్రామానికి చెందిన మంతెన రామరాజుకు ఎపి ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎపిఐఐసి) ఛైర్మన్ పదవి దక్కింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2019 ఎన్నికల్లో అనూహ్యంగా ఆయన టిడిపి తరపున బరిలోకి దిగి గెలుపొందారు. అయితే గత ఎన్నికల్లో టిక్కెట్ ఖరారై నామినేషన్ వేసే దశలో రఘురామకృష్ణంరాజు పోటీ నిమిత్తం టిక్కెట్ వదులుకోవాల్సి వచ్చింది. దీంతో ఆ పార్టీ అధిష్టానం వెంటనే టిడిపి జిల్లా అధ్యక్షుని బాధ్యతలు కట్టబెట్టింది. రామరాజు రఘు రామకృష్ణంరాజు వెన్నంటి ఉండి విజయం కోసం గట్టి కృషి చేశారు. ఈ నేపథ్యంలో రామరాజుకు నామినేటెడ్ పదవి దక్కడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు గోకరాజు శివబాబు, మంతెన పెద నరసింహరాజు, మాజీ సర్పంచులు అడ్డాల శివరామరాజు, కట్రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి అరేటి వెంకట రత్నప్రసాద్, గుండాబత్తుల నాగేశ్వరరావు, జనసేన మండలాధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు, నేతలు గోకరాజు నాగరాజు, ఒగిరాల రాజేష్, యాళ్ల రవికుమార్ తదితరులు రామరాజుకు అభినందనలు తెలిపారు.

చింతలపూడి:మాజీ మంత్రి పీతల సుజాతకు రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి ఛైర్‌పర్సన్‌గా పీతల సుజాత నియమితులయ్యారు. ఆమె 2004లో తొలిసారి టిడిపి తరపున ఆచంట నుంచి బరిలోకి దిగి ఎంఎల్ఎగా గెలుపొందారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎంఎల్ఎగా ఎన్నికయ్యారు. అనంతరం మంత్రిగాను కొంతకాలం బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయురాలైన సుజాత తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చారు. 2019, 2024 ఎన్నికల్లో ఎంఎల్ఎ టిక్కెట్ ఆశించినా దక్కలేదు. అయినా ఆమె నిరుత్సాహ పడకుండా టిడిపి గెలుపుకోసం శ్రమించారు. ఈ నేపథ్యంలో సుజాతకు పదవి దక్కడంపై టిడిపి నాయకులు మానేపల్లి రాజారావు, బేతు మహాలక్ష్ముడు, బందెల ఆశీర్వాదం, దార వీరేంద్ర హర్షం వ్యక్తం చేసి ఆమెకు అభినందనలు తెలిపారు.

ట్రైకార్ ఛైర్మన్‌గా బొరగం శ్రీనివాస్

టి.నరసాపురం:గత ఎన్నికల్లో పొత్తు నేపథ్యంలో చివరి నిమిషంలో జనసేనకు పోలవరం సీటు కేటాయించంతో పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చిన టిడిపి నేత బొరగం శ్రీనివాసుకు నామినేటెడ్ పదవి దక్కింది. బొరగానికి ఎపి షెడ్యూల్ తెగల సహకార ఆర్థిక సహకార కార్పొరేషన్ (ట్రైకార్) ఛైర్మన్ పదవి దక్కింది. దీంతో బొరగం అనుయాయుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పోలవరం మండలం చేగొండపల్లి గ్రామానికి చెందిన బొరగం శ్రీనివాసులు ఉపాధ్యాయ వృత్తిలో ఉండగా 2004లో పిఆర్‌పిలో చేరారు. 2009లో పిఆర్‌పి పోలవరం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం టిడిపి గూటికి చేరి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2019లో టిడిపి తరపున పోలవరం ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి ఓటమి పాలయ్యారు. అయినా పార్టీని వీడకుండా నియోజకవర్గ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టి ముందుకు నడిచారు. 2024లో టిక్కెట్ ఖాయమనుకున్న తరుణంలో పొత్తులో భాగంగా పోలవరం సీటు జనసేనకు కేటాయించారు. దీంతో బొరగం అనుయాయులు టిడిపికే సీటు ఇచ్చి టిక్కెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒకానొక దశలో బొరగం పార్టీ మారతారానే చర్చ నడిచింది. అయితే శ్రీనివాస్ మాత్రం అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం అంటూ విధేయత చూపారు. ఈ నేపథ్యంలో బొరగానికి మంచి గౌరవమే దక్కిందని నియోజకవర్గంలో పలువురు నాయకులు చెబుతున్నారు.

ట్రైకార్ ఛైర్మన్‌గా నియమితులైన బొరగం శ్రీనివాస్‌ను తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, తెలుగు రైతు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసిరెడ్డి రామ్మోహన్, పలువురు టిడిపి నాయకులు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి స్వయంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలోమ నాయకులు గండబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు

బొరగం శ్రీనివాస్

పోలవరం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని మహోన్నత నేతగా నిలిచారని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఎపి ట్రైకార్ ఛైర్మన్ పదవి దక్కడంతో పలువురు నేతలు, కార్యకర్తలు ఆయన నివాసం వద్దకు చేరుకుని శాలువా కప్పి సత్కరించారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రైకార్ ఛైర్మన్ పదవి లభించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

వేలేరుపాడు: స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండలాధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో బొరగంకు నామినేటెడ్ పదవి దక్కడంపై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నేతలు కట్టం రాంబాబు, నూపా శ్రీరాములు, కొమ్మన వెంకటేశ్వర్లు, కరుటూరి రాధాకృష్ణ, చందా కనకారావు, అమరవరపు వెంకన్న, కుక్కునూరి రాంబాబు, భేతి శ్రీను, గోపు పెంటారావు, చిట్టిపోతుల పోసి, కోటిపల్లి ముత్యాలరావు, గొంది నాగేశ్వరరావు, రాయుడు మోహన్‌రావు, శెట్టిపెల్లి కళ్యాణ్, కుక్కునూరి సత్తిపండు పాల్గొన్నారు.

ఆర్వోబిల నిర్మాణానికి ప్రాథమిక సర్వే

ఉంగుటూరు: జిల్లాలో ఆరు రైల్వే ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణానికి అధికారుల బృందం మంగళవారం సర్వే చేపట్టింది. ఏలూరు నగరంలోని వపర్‌పేట, దెందులూరు మండలం సీతంపేట, భీమడోలు మండలంలో భీమడోలు, పూళ్ల, ఉంగుటూరు మండలంలో కైకరం, ఉంగుటూరు రైల్వేగేట్ల వద్ద ఆర్ఒబిల నిర్మాణానికి ప్రాథమిక సర్వే చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులు ఎన్ని ఉన్నాయి, వాటిని సేకరించేందుకు సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపొందించడానికి ఈ సర్వే చేపట్టినట్లు రైల్వే శాఖాధికారి శశికుమార్ వెల్లడించారు. ప్రతి ఆర్ఒబి వద్ద సుమారు 600 మీటర్ల వరకూ వంతెన నిర్మాణంతోపాటు సర్వీసు రోడ్డు వేయాల్సి ఉందని అధికారులు చెప్పారు. ఈ సర్వేలో ఏలూరు ఆర్‌డిఒ ఖాజావలీ, తహశీల్దారు బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, మండల సర్వేయర్ శ్రీనివాస్, ఆర్అండ్‌బి ఎఇ ప్రభాకారరావు, విద్యుత్ ఎఇ శ్రీరామ్, రైల్వే ఎఇలు శ్రీకాంత్, సాయికుమార్, విఆర్ఒలు పాల్గొన్నారు.

వరిసాగులో అధిక దిగుబడులు సాధించాలి

పలుచోట్ల 'పొలం పిలుస్తుంది'

చింతలపూడి : వరిసాగులో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చింతలపూడి టిడిపి మండల అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ సొంగారోషన్ కుమార్ ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు మాటూరి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో రాఘవపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి, సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఎఒ మీనాకుమారి పాల్గొన్నారు.

కుక్కునూరు : మండలంలో టిడిపి మండల అధ్యక్షులు మొలిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొలం పిలుస్తోంది పోస్టర్‌ను ఆవిష్కరించారు. వరిసాగులో మెలుకువలు, సోలార్ పద్ధతులతో వ్యవసాయం ఎలా చేయాలో వ్యవసాయ శాఖ అధికారి బాలాజి రైతులకు సూచించారు. టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షుడు మొలిశెట్టి యుగేందర్ పాల్గొన్నారు.

భీమడోలు : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమం పట్ల అవగాహన కల్పించుకోవాలని, వ్యవసాయ, దాని అనుబంధ శాఖల సలహాలు, సూచనలు పాటించాలని, జిల్లా సంయుక్త కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి కోరారు. మండలంలోని పాతూరు రైతు సేవా కేంద్రం వేదికగా మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా సంయుక్త కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి, గ్రామ సచివాలయ సహాయకులు ఆదిత్య, షైలు భాను పాల్గొన్నారు.

టి.నరసాపురం : ప్రకృతి వ్యవసాయంతో రైతులకు లాభం చేకూరుతుందని చింతలపూడి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.నాగకుమార్ సూచించారు. మండలంలోని వల్లంపట్లలో వ్యవశాఖ అధికారి బి.సుమలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వెటర్నరీ అసిస్టెంట్ ప్రశాంతి, వి.నీల మణికంఠ పాల్గొన్నారు.

ముదినేపల్లి : రైతుల సమస్యలను పరిష్కరించేందుకే పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వేణుమాధవ్ అన్నారు. మంగళవారం మండలంలోని సింగరాయపాలెం, శ్రీహరిపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి క్రాంతి కుమార్, టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమని నరసింహారావు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: రాష్ట్రంలోని ప్రతి రైతు సంతోషంతో వ్యవసాయం చేసేలా ప్రత్యేక విధానాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకొంటున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మంగళవారం మండలంలోని సగ్గూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కలెక్టర్ కె.వెట్రిసెల్వితో కలిసి ఆయన ప్రారంభించారు. నూజివీడు ఆర్‌డిఒ వై.భవానీ శంకరి, వ్యవసాయ, జెడిలు పాల్గొన్నారు.

ఎస్‌డిసి జడ్జిమెంట్లపై సిఐడి విచారించాలి

సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ

బుట్టాయగూడెం : ఐటిడిఎ కెఆర్ పురం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీను కుమార్ ఇచ్చిన జడ్జిమెంట్‌లపై సిబిసిఐడి విచారణ చేపట్టాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం జరిగిన పత్రికా సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ కోట రామచంద్రపురం ఐటిడిఎ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గిరిజనులకు సంబంధించిన ఎల్‌టిఆర్ కేసులను ఎటువంటి విచారణ లేకుండా గిరిజనేతరులకు అనుగుణంగా తీర్పులో ఇవ్వటాన్ని తీవ్రంగా దుయ్యబెట్టారు. శ్రీనుకుమార్ ఎస్‌టిసిగా నియమితులైనప్పటి నుంచి వారు ఇచ్చిన జడ్జిమెంట్‌లపై సిబిసిఐడి ద్వారా విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రికార్డ్ అసిస్టెంట్‌గా ఉన్న భీమరాజు, ఎస్‌టిసి శ్రీనుకుమార్ గిరిజనేతల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు తీసుకోవడమే కాకుండా ఏకపక్షంగా ఎల్‌టిఆర్ జడ్జిమెంట్లను ఇవ్వటం జరిగిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో సిపిఎం, గిరిజన సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మర్లగూడెంలో ఎల్‌టిఆర్ భూ సమస్యపై ఎటువంటి విచారణ లేకుండా మండల తహశీల్దార్ రిపోర్టు ఇవ్వటానికి తెల్లం రామకృష్ణ తీవ్రంగా తప్పుపట్టారు. గత 30 సంవత్సరాల నుంచి గిరిజనులు సాగుచేస్తున్న ఎల్‌టిఆర్ భూముల్లో టైటిల్ వెరిఫికేషన్ చేయాలని, భూములపై ఇచ్చిన తప్పుడు ప్రొడక్షన్ ఆర్డర్ రద్దు చేయాలని ఐటిడిఎ ఇన్‌ఛార్జి పిఒ, జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై విచారణ చేయాల్సిన మండల తహశీల్దార్‌ను ఆదేశించినప్పటికీ సంబంధిత ఫిర్యాదుదారుడికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్షంగా రిపోర్ట్ తయారుచేసి పంపించారన్నారు. దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని రికార్డు(టైటిల్ వెరిఫికేషన్) చేయాలని అధికారులను కోరారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్వర్ణాంధ్ర@2047లో భాగస్వాములవ్వండి

క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయం తెలపండి: కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ప్రజాశక్తి - ఏలూరు

స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులు తదితరులతో ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలతోపాటు విజ్ఞులు, వివిధ భాగస్వామ్య పక్షాల నుంచి, విభిన్న రంగాల్లో విశిష్ట ప్రతిభ చూపే వ్యక్తులు, సంస్థల తరపున ప్రతినిధులు, విద్యార్థులు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో పాలు పంచుకోవాలన్నారు. ఒక మహోన్నత లక్ష్యంతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధానంలో ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో జిల్లావాసులంతా స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను మీ స్మార్ట్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి మీ పేరు, ఫోన్ నెంబర్, ఇ-మెయిల్ ఇతర వివరాలు పొందుపర్చి అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు.

7 నుంచి ధాన్యం సేకరణ ప్రారంభం : జెసి

ప్రజాశక్తి - భీమడోలు


జిల్లావ్యాప్తంగా అక్టోబర్ ఏడో తేదీ నుంచి ధాన్యం సేకరణ ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తు సన్నాహాల్లో భాగంగా ఈ నెల 25వ తేదీ నుంచి ధాన్యం సేకరణకు అవసరమైన నాణ్యమైన గోనెసంచులను పంపిణీకి సిద్ధం చేస్తున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. పాతూరులో వివిధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ధాన్యం సరఫరా చేసే రైతులకు అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. సదస్సుకు భీమడోలు వ్యవసాయాధికారి ఉషారాణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి జెసి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన నాణ్యమైన గోనె సంచులను రైతు సేవా కేంద్రాల వద్ద, మండలస్థాయి గోదాముల వద్ద సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. నాణ్యమైన గోనె సంచులు మాత్రమే అందుబాటులో ఉంచే క్రమంలో గోనె సంచుల దిగుమతి సమయంలో వాటి నాణ్యతను పరిశీలించేందుకు ముగ్గురు రైతులు సభ్యులు గల కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. నాణ్యతను వారు పరిశీలిస్తారన్నారు. ఇక ఇప్పటి వరకూ ఇబ్బందికరంగా మారిన తేమశాతం లెక్కలను ఖరారు చేసేందుకు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. మిల్లర్లతో సంబంధం లేకుండా వారు ఖాయం చేసిన తేమ శాతాన్ని పరిగణనలోకి తీసుకుంటారని చెప్పారు.



తేమ శాతాన్ని లెక్క కట్టే విధానాన్ని పరిశీలిస్తున్న జెసి

ధాన్యం దిగుమతి సమయంలో కొన్నిచోట్ల రవాణా, దిగుమతికి కొంత సొమ్ము వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. రవాణాకుగాని, ధాన్యం దిగుమతికిగాని ఏ విధమైన సొమ్ములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. రైతుల ధాన్యం రవాణా సమయంలో రవాణా వాహనం సామర్థ్యం మేరకు మాత్రమే లోడు చేయాలని సూచించారు. ధాన్యాన్ని ఆరబెట్టేందుకు స్థలాలు లేని కారణంగా కొందరు రైతులు జాతీయ రహదారులపై ఆరబెడుతున్నారని, దీనికి సదరు అధికారులు అభ్యంతరాలు పెడుతున్నారని జెసి దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని బాధ్యులతో మాట్లాడతానని జెసి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఎస్ఒ సత్యనారాయణరాజు, వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు ఉషారాజకుమారి, పలువురు మండలస్థాయి అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

పలుచోట్ల వర్షం



జీలుగుమిల్లి : జలమయమైన రహదారి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా భారీ వర్షం కురిసింది. వర్షానికి రహదారులన్నీ జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల వరి నాట్లు, పొగాకు, మిరప నారు మడులలోకి నీరు చేరాయి. ఎగువన కురిసిన భారీ వర్షానికి కామయ్యపాలెం వాగు, వంకవారిగూడెం వాగు, అశ్వారావుపేట వాగుల గుండా వరద ప్రవాహం పోటెత్తి రహదారి పైనుంచి ప్రవహిస్తుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బర్రింకలపాడు సమీపంలో అశ్వారావుపేట వాగు అకస్మాత్తుగా రహదారిపై ప్రవహించడంతో వరద ప్రవాహానికి నాలుగు గొర్రెలు కొట్టుకుపోతుండగా స్థానికులు అప్రమత్తమై వాటిని బయటకు తీసుకువచ్చారు.

ముదినేపల్లి : ముదినేపల్లి పరిసర గ్రామాల్లో మంగళవారం ఉదయం వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు వర్షం కురవడంతో ప్రధాన రహదారులు, గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై ఏర్పడ్డ గుంతల్లో నీరు చేరడంతో దారి కానరాక ద్విచక్ర వాహనదారులు, ప్రజలు ఇక్కట్లు పడ్డారు. వర్షపు జల్లులు పడడంతో భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలకు పనులకు వెళ్లే అవకాశం లేక ఇళ్లకే పరిమితమయ్యారు. చిరు వ్యాపారులు బేరాలు లేక ఇబ్బంది పడ్డారు.

ట్రస్టు సేవలు ఆదర్శనీయం

ఉంగుటూరు : పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్టు ప్రతీ ఏటా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం ఆదర్శనీయమని సర్పంచి కడియాల సుదేష్ణ అన్నారు. కాగుపాడుకు చెందిన కీర్తిశేషులు పెట్ల పార్వతి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రతీ ఏటా కాగుపాడులో పాఠశాల విద్యార్థులు 30 మందికి నగదు బహుమతులు, డిక్షనరీలు, విజ్ఞానాన్ని కలిగించే వివిధ పుస్తకాలను పంపిణీ చేశారు. హెచ్ఎం టి.వెంకన్నబాబు, జనవిజ్ఞాన వేదిక ప.గో జిల్లా గౌరవ సలహాదారుడు పత్తి వీరాస్వామి ఉన్నారు.

రేపు సీతారాం ఏచూరి సంస్మరణ సభ

ఏలూరు: ఈనెల 26వ తేదీన ఏలూరులో సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. మంగళవారం సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన ఏలూరు నగర కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందేనన్నారు. సీతారాం ఏచూరి గొప్ప మేధావి, రాజనీతిజ్ఞుడు, యునైటెడ్ ఫ్రంట్ యూపిఎ-1 వంటి కేంద్ర ప్రభుత్వాలు ఏర్పాట్లలో కీలక సూత్రధారి అన్నారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, ఏలూరు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య(చంటి) పాల్గొంటారని తెలిపారు.

72 గంటల్లో చోరీ సొత్తు స్వాధీనం: ఎస్‌పి



మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఇంట్లో దొంగతనం జరిగిన 72 గంటల్లో అత్యాధునిక పరిజ్ఞానంతో నిందితులను అరెస్టు చేసి చోరీ సొత్తును రికవరీ చేశామని జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ తెలిపారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నూజివీడు పట్టణానికి చెందిన వల్లభనేని రామకృష్ణ, కాశీ లక్ష్మీ అన్నపూర్ణ పని నిమిత్తం వేరే ఊరు వెళ్లారు. వాళ్లు ఈ నెల 21న ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని బంగారం, వెండి, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే 21వ తేదీ ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో నూజివీడు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన నూజివీడు పట్టణ సిఐ సత్య శ్రీనివాస్ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్న సమయంలో వాహన తనిఖీలు చేస్తుండగా దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ మసీదుపాడు గ్రామానికి చెందిన గురువెందుల వెంకటరమణ, బొంతు నరేంద్ర అనుమానాస్పదంగా వ్యవహరించడంతో వారిని పూర్తిస్థాయిలో తనిఖీ చేయగా చోరీ చేసిన బంగారాన్ని అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 21.50 కాసుల బంగారు ఆభరణాలు, 8 కేజీల వెండి సామాన్లు, రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ 72 గంటల్లో నూజివీడు పట్టణ పోలీసులు ఈ కేసును ఛేదించారని, సొత్తును పూర్తిగా రికవరి చేసి బాధితులకు అప్పగించామని తెలిపారు. వీలైనంత మేర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ సత్య శ్రీనివాస్, ఎస్ఐ ఖాసిం బేగ్, సిబ్బందిని ఎస్‌పి అభినందించి రివార్డులు అందించారు. అలాగే సిబ్బంది రవీంద్రబాబు, శ్రీనివాసరావు, క్లూస్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బాల రమేష్‌కూ రివార్డులు అందించారు.

ఐటిఐ విద్యార్థుల శ్రమదానం

బుట్టాయగూడెం: మండలంలోని ఇప్పలపాడు సమీపంలోని ఐటిఐ కళాశాల, ఏకలవ్య స్కూలుకు వెళ్లే మార్గంలో భారీ వర్షాలకు రోడ్డు పాడైపోయి అధ్వానంగా ఉంది. వాహనదారులు, విద్యార్థులు వాహనాలు వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ ప్రసాద్, ఐటిఐ కాలేజీ విద్యార్థులు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి గుంతలు పూడ్చారు. ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ఎంఎల్ఎ పరిశీలించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

దూరవిద్యపై అవగాహన

ముసునూరు : డ్వాక్రా గ్రూపు లీడర్లు, ఆశావర్కర్లు, అంగన్వాడీ, ఉపాధ్యాయులు, ఆయా సిబ్బందికి పదవతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా అవకాశం ఉందని మండల విద్యాశాఖ అధికారి బివిఎస్.సుబ్బారావు అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, దూరవిద్యా విధానం ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల గురించి ఆయన వివరించారు. హెచ్ఎం ఎ.సునీలారెడ్డి, ఎపిఎం కె.బాబు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఏలూరు సిటీ : గర్భవతిగా ఉన్నప్పుడే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవివిఎల్.పద్మావతి అన్నారు. ఏలూరులోని గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్లో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవివిఎల్.పద్మావతి పాల్గొన్నారు. ఎన్ఆర్సి డాక్టర్ పావని, చైల్డ్ రైట్ పర్సన్ రాజేంద్ర, ఇఒ మల్లిక పాల్గొన్నారు.

పలుచోట్ల 'ఇది మంచి ప్రభుత్వం'

కుక్కునూరు : మండలంలో టిడిపి ఆధ్వర్యాన ఇది మంచి ప్రభుత్వం కాదు కార్యక్రమాన్ని టిడిపి అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే ప్రజలకు ప్రభుత్వంపై ఎంతో నమ్మకం ఏర్పడిందన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పరిపాలన గురించి ప్రజలకు వివరిస్తూ స్టిక్కర్లు అంటించారు. టిడిపి సీనియర్ నాయకుడు కోటగిరి సత్యనారాయణ, ఉప సర్పంచి పిచ్చుక రాజు పాల్గొన్నారు.

భీమడోలు : గుండుగొలను గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, కూటమి పక్షాల నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. కరపత్రాలు, స్టిక్కర్లను పంపిణీ చేశారు.

ఏలూరు అర్బన్ : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎపి ఎన్జిఒస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివరించారు.

టి.నరసాపురం : మండలంలోని శ్రీరామవరంలో జనసేన కూటమి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జనసేన మండల కన్వీనర్ అడపా నాగరాజు, ఇతర నాయకులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోస్టర్లు అంటించారు.

ముసునూరు: మండల కేంద్రమైన ముసునూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికఈ వెళ్లి ప్రభుత్వ స్టిక్కర్లను అంటించారు.

ఏలూరు సిటీ : ఆర్థిక భద్రతా, భవిష్యత్తుపై భరోసా కల్పించే దిశగా ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి తెలిపారు. కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏలూరు 12వ డివిజన్, దక్షిణపు వీధి మార్కండేయ స్వామి గుడి వద్ద ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించారు. అలాగే స్థానిక మహిళలతో స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిశీలకులు ఎస్కె.మీరా, టిడిపి నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ పాల్గొన్నారు.

పోలవరం: మండలంలోని ఎల్ఎన్డి పేట గ్రామ సచివాలయం కోండ్రుకోట పునరావాస గ్రామ సచివాలయాల వద్ద మంగళవారం ఇది మంచి ప్రభుత్వం, పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ చిర్రి బాలరాజు మాట్లాడుతూ 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమాల్లో రైతులకు, మత్స్యకారులకు, వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ అధికారులు పంట దిగుబడులపై పలు సూచనలు చేశారు. తహశీల్దార్ సాయిరాజు, ఇన్ఛార్జి ఎంపిడిఒ చెరుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కలిదిండి : మండలంలోని కాళ్లపాలెం పంచాయతీ పరిధి చింతమూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంచారు. గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సర్పంచి పేటేటి స్వర్ణ కుమారి పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన ఎంఇఒలకు వినతి

దెందులూరు : మండల విద్యాశాఖ అధికారి సమక్షంలో ఆన్లైన్లో కౌన్సెలింగ్ జరిగి ఫ్రీజ్ చేయబడిన తర్వాత మార్పు చేర్పులు ఎలా జరిగాయో నిగ్గు తేల్చాలని యుటిఎఫ్ ఏలూరు నగర శాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం వారు ఏలూరు మండల విద్యాశాఖ అధికారి-1 రవి ప్రకాష్, మండల విద్యాశాఖ అధికారి-2 రంగయ్యలకు వినతిపత్రం సమర్పించారు. సరియైన వివరణతో రాతపూర్వక సమాచారం ఇవ్వకపోతే జిల్లా నాయకత్వ పర్యవేక్షణలో తదుపరి కార్యాచరణకు సిద్ధపడతామని యుటిఎఫ్ ఏలూరు నగర శాఖ అధ్యక్షురాలు షేక్ పర్వీన్ బేగం డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నగరంలో ఉన్న అన్ని యూనియన్ల సమక్షంలో అర్బన్ పాఠశాలలో ఖాళీగా ఉన్న సర్ ప్లస్, డిఫిషెట్ ఆధారంగా అందరి సమక్షంలో ఆన్లైన్ విధానంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. తదనంతరం జరిగిన పరిణామాలు పరిశీలిస్తే జిఒ నిబంధనలు పక్కనపెట్టి తాము ఎంపిక చేసుకున్న పాఠశాలలు కాకుండా, కౌన్సెలింగ్ నిర్వహించిన అధికారి వారికి తెలియకుండా ఎవరికి నచ్చిన పాఠశాలలో వారు జాయిన్ కావడం విమర్శలకు తావిస్తుందన్నారు. ఇది ఎవరి ప్రోద్భలంతో జరిగిందో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఈడే శివశంకరరావు, నగర శాఖ అధ్యక్షురాలు షేక్ పర్వీన్ బేగం, జనరల్ సెక్రెటరీ రాజారావు జొన్నకూటి, కోశాధికారి కోరాడ కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కాసగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ.297 కోట్లతో అభివృద్ధి పనులు

మంత్రి పార్థసారథి

ఆగిరిపల్లి : రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లను రూ.297 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మండలంలో రూ.35.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు మంత్రి మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, ఎక్కడ చూసినా గోతులు పడినరోడ్లు దర్శనమిస్తున్నాయన్నారు. అటువంటి రోడ్లపై ప్రయాణాలతో ప్రజలు పలు ఇబ్బందులకు గురి అయ్యారని, రవాణా, రహదారులు బాగుంటేనే అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. అనంతరం సగ్గూరు గ్రామంలో రూ.8.5లక్షలు, కొమ్మూరు గ్రామంలో రూ.12.05 లక్షలు, వట్టిగుడిపాడు గ్రామంలో రూ.14.55 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లకు ఆయన శంఖుస్థాపనలు చేశారు. నూజివీడు ఆర్డిఒ వై.భవానీశంకరి, రహదారులు, భవనాల శాఖ ఎస్ఇ జాన్మోషే, వ్యవసాయ, జెడిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజుపై చర్యలు తీసుకోవాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్

బుట్టాయగూడెం: ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజుపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. మండలంలోని ముప్పినవారి గూడెం గ్రామంలో మంగళవారం కెవిపిఎస్ గ్రామ కమిటీ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫ్లెక్సీ చించి అంబేద్కర్ను అవమానించిన ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజుపై సుమోటోగా కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రఘురామకృష్ణరాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్ల హిందువుల మనోభావాల్ని దళితులపై రెచ్చగొట్టే పద్ధతిలో ఉన్నాయని ఫ్రాన్సిస్ విమర్శించారు. మూడు నెలల క్రితం అసెంబ్లీలో రాజ్యాంగాన్ని అమలు చేస్తానని, ఎలాంటి కులాలకి, మతాలకి, బంధు ప్రీతికి తావు లేకుండా పనిచేస్తానని ప్రమాణం చేసిన ఎంఎల్ఎ రాజ్యాంగ నిర్మాతను అగౌరవపరచడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. కులాలను, మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం సరైన పద్ధతి కాదన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం వాస్తవాన్ని పరిశీలించి ఇలాంటి వివాదాస్పదమైన ఎంఎల్ఎలపై చర్యలు తీసుకోవాలని, ఎంఎల్ఎ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, లేనిపక్షంలో దళిత ప్రజా సంఘాల ఆగ్రహానికి ప్రభుత్వం గురిగాక తప్పదని హెచ్చరించారు. ఆడ మల్లి సోమరాజు, కళ్లెం సుందర్ రావు, అందుగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు

దెందులూరు: అన్ని కాలాల్లో కంటే వర్షాకాలంలో అంటువ్యాధులు ఎక్కువగా సంభవించే అవకాశం ఉందని, కావున ప్రజలు పరిసరాల పరిశుభ్రత పట్ల ఎక్కువగా శ్రద్ధ తీసుకోవాలని ఏలూరు అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు సూచించారు. స్థానిక పెదపాడు మండలం గోగుంట ముంపు గ్రామాన్ని అధికారుల సూచనల మేరకు సందర్శించి, అక్కడ ప్రజలతో మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షం నీరు ఎక్కడపడితే అక్కడ నిల్వ ఉంటాయని, దీనివల్ల దోమలు ఎక్కువగా వృద్ధిచెంది, దోమ కాటు ద్వారా వైరల్ జ్వరాలు వ్యాపిస్తాయని, వారానికి ఒకసారి ఫ్రైడే డ్రై డే ఆచరించాలని సూచించారు.

ఆటల పోటీల్లో గొల్లపల్లి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండల, నియోజకవర్గ ఆటల పోటీల సెలక్షన్స్లో శ్రీఅన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లి విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.రాధికారాణి తెలిపారు. కబడ్డీ, ఖోఖో, యోగా, బ్యాడ్మింటన్ అండర్-14 విభాగంలో, అండర్-17 విభాగంలో హర్ష, దేవత్రినాధ్, సాయిహర్ష, రుషి, రాజ్కుమార్, సంతోష్, జగదీష్, కిరణ్, దివ్యరాణి, నందిని, మేఘన సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ఉపాధ్యాయులు మనోహరం, సాకారవి, లైబ్రేరియన్ నారాయణ క్రీడాకారులను అభినందించారు.

తహశీల్దార్గా చలపతిరావు

బుట్టాయగూడెం : మండలకేంద్రం బుట్టాయగూడెంలో మండల తహశీల్దార్గా పివి.చలపతిరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చలపతిరావు కుక్కునూరు మండల తహశీల్దార్గా పనిచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా బుట్టాయగూడెం తహశీల్దార్గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తహశీల్దార్కు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చాట్రాయి : స్వర్ణాంధ్ర ఎ 2047 పథకంలో భాగంగా అన్ని యాజమాన్యాలు, పాఠశాలల్లో ఆరు నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వివిఎస్వి.బ్రహ్మాచారి తెలిపారు. స్వర్ణాంధ్ర సాధించుటకు రాబోవు ఐదు సంవత్సరాలలో విద్యారంగంలో తీసుకురావలసిన సంస్కరణలు అనే అంశంపై 15న పాఠశాలస్థాయి, స్కూల్ కాంప్లెక్స్ స్థాయి, 27న మండలస్థాయి, 29న జిల్లాస్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం, డిబెటింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుదని తెలియజేశారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

జీలుగుమిల్లి: విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఇష్టపడి చదివితేనే వారు అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతారని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సతీష్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను తెలుసుకునేందుకు వీలుగా ప్రోగ్రెస్ కార్డులను నేరుగా తల్లిదండ్రులకు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉంటూ ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

తహశీల్దార్గా రమేష్బాబు

కుక్కునూరు : నూతన తహశీల్దార్గా రమేష్ బాబు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు బుట్టాయగూడెం డిప్యూటీ తహశీల్దార్గా పనిచేసిన ఆయన బదిలీపై కుక్కునూరుకు వచ్చారు.

ఎంపిడిఒగా రాజ్మనోజ్

ఉంగుటూరు : ఉంగుటూరు ఎంపిడిఒగా గంజి రాజ్ మనోజ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒగా పనిచేస్తున్న మనోజ్ను ఉంగుటూరుకు బదిలీ చేశారు. ఇప్పటివరకూ ఇక్కడ ఎంపిడిఒగా పనిచేసిన నందిపాటి ప్రేమాన్విత పశ్చిమగోదావరి జిల్లాకు వెళ్లారు. ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, ఎఒ ఆంజనేయులు, కార్యాలయ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

శాఖా కార్యదర్శిగా ఏసుబాబు

ఏలూరు అర్బన్ : స్థానిక కుమ్మరిరేవులో ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కుమ్మరి రేవు సిపిఎం శాఖా మహాసభ డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక కుమ్మరి రేవులోని పార్టీ కార్యాలయంలో సిపిఎం శాఖా మహాసభ నిర్వహించారు. ఈ సభలో శాఖా కార్యదర్శిగా జి.ఏసుబాబు ఎన్నికయ్యారు. ఈ సభకు మీసాల సత్యం అధ్యక్షత వహించగా ఎ.అప్పారావు, పి.మాణిక్యాలరావు, కె.సుదర్శన్, పి.భారతి పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

ముసునూరు: అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.రాధికా రాణి ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్తపై పాఠశాల చుట్టుపక్కల వారికి, పురవీధులలో ఉన్న షాపుల వారికి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల పరిసరాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు, ఇతర వ్యర్థాలు శుభ్రం చేశారు. విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనోహరం, కుమారి, పాఠశాల ఫిజికల్ రవీంద్ర, లైబ్రేరియన్ నారాయణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెంబరు. 39/2014

బిట్వీన్:
మంద‌పాటి శ్రీనివాసరెడ్డి ...... వాది
అండ్
మందపాటి బాలకృష్ణారెడ్డి అండ్ అదర్స్ ..... ప్రతివాదులు

టు,
1, దొడ్డా శ్రీనివాసరెడ్డి సన్నాఫ్ లేటు గణపతిరెడ్డి, హిందువు, వయసు 40 సంవత్సరాలు, సామంత నగర్, నూజి వీడు పోస్ట్ అండ్ మండలం, ఏలూరు జిల్లా .
2, దొడ్డా సత్యనారాయణరెడ్డి సన్నాఫ్ లేటు గణపతి రెడ్డి, హిందువు, వయసు 38 సంవత్సరాలు, సామంత నగర్, నూజివీడు పోస్ట్ & మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, మీపై మిగిలిన ప్రతివాదులపై దావా షెడ్యూలు దాఖల ఆస్తిని రిజిష్టరు చేయించు కొనుటకు స్పెసిఫిక్ ఫర్ ఫ్పారే మెన్సు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో 27-09-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమ ర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
తిరువూరు — చింతల వెంకటరెడ్డి, అడ్వకేట్, సెల్.94407 64148, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 343/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కొండేటి చంద్రశేఖర్ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కొండేటి చంద్రశేఖర్, S/o. వెంకట నారాయణ, డోర్ నెం. 3-107, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 2-23, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 117/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
మిద్దె సీత అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మిద్దె సీత, W/o. రంగారావు, డోర్ నెం. 2-31, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేమూల సత్యనారాయణ, S/o. వెంకటేశ్వర్లు, డోర్ నెం. 4-109, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 30-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 131/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
ఆరేపల్లి నటరాజన్ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి నటరాజన్, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: ఆరేపల్లి రాధ, W/o. నటరాజన్, డోర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 120/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేములు ఉష అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేములు ఉష, S/o. రామారావు, డోర్ నెం. 2-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేములు అశ్విని కుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 77/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేములు వర్ధనరావు అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేములు వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 2-11/ఎ, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 30-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 169/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
మిద్దే రవీంద్రకుమార్ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మిద్దే రవీంద్రకుమార్, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 2-26, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేములు జయరాజు, S/o. ఎర్రయ్య, డోర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 239/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కొండేటి సరస్వతి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కొండేటి సరస్వతి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 26-7-15, 19వ బ్లాక్, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: వేములు వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 30-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 123/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
తొంటా భవాని అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తొంటా భవాని, W/o. చక్రవర్తి, డోర్ నెం. 3-76, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేములు శ్రీనివాసు, S/o. భాస్కరరావు, డోర్ నెం. 4వ బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 30-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 317/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
ఆరేపల్లి ఉదయలక్ష్మి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి ఉదయలక్ష్మి, W/o. కృష్ణరామమోహనరావు, డోర్ నెం. 3-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేములు శ్రీనివాసు, S/o. భాస్కరరావు, డోర్ నెం. 3-218, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

పాస్పోర్టు పోయినది

సఖినేటిపల్లి నవీన్ బాబు, తండ్రి: మార్టిన్ రాజు, పశ్చిమగోదావరి జిల్లా, భట్లమగుటూరు, పెనుమంట్ర మండలం, అను నేను నాయొక్క పాస్పోర్ట్ పడిపోయినది. మా యింటివద్ద నుండి జిరాక్స్ సెంటర్కి వెలుతుంటే మార్గమధ్యలో నాయొక్క పాస్పోర్ట్ నెం: **S8825314** గల పాస్పోర్ట్ పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్కు తెలియజేయగలరు.

సఖినేటిపల్లి నవీన్ బాబు
S/o. మార్టిన్ రాజు
భట్లమగుటూరు,
పెనుమంట్ర మండలం, ప॥గో॥జిల్లా
సెల్: 97054 02309

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 123/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేములు చిరంజీవి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేములు చిరంజీవి, S/o. సూరన్న, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం-534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేములు సుబ్బలక్ష్మి, W/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం-534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 327/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
తొంటా జ్యోతిలక్ష్మి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తొంటా జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 2-511, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: తొంటా శ్రీనివాసరావు, S/o. రామారావు, డోర్ నెం. 2-511, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 — ఫోన్: 08814-274628

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.2/2023, O.S.No.375/2021

బిట్వీన్:
సలాది మూర్తి రాజు ...డి.హెచ్.ఆర్ /వాది
VS
1) బొమ్ముల రామభద్రరావు (డైడ్: 09-04-2023)
2) బొమ్ముల సుజాత & 2 అదర్స్
...జె.డి.ఆర్స్ 2 టు 4/ రెస్పాండెంట్స్ 2 టు 4

ప్రకటన

పై నెంబరు దావా గ్రంధములో 2వ జె.డి.ఆర్. అయిన బొమ్ముల సుజాత, భర్త: లేటు రామభద్రరావు, స్త్రీ, 37 సం॥లు, గృహిణి, డో.నెం.2-43, ప్లాట్ నెం.20, ఆర్.సి.సి. బిల్డింగు, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లిగూడెం మండలం వారు, 3వ జె.డి.ఆర్. అయిన బొమ్ముల నాగసాయి శ్రీవెంకటరామారావు, తండ్రి: లేటు రామభద్రరావు, 21 సం॥లు, స్టూడెంట్, డో.నెం.2-43, ప్లాట్ నెం.20, ఆర్.సి.సి. బిల్డింగు, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లిగూడెం మండలం వారు, 4వ జె.డి.ఆర్. అయిన బొమ్ముల మోక్షిత వెంకట శ్రీలక్ష్మి, తండ్రి: లేటు రామభద్రరావు, 19 సం॥లు, స్టూడెంట్, డో.నెం.2-43, ప్లాట్ నెం.20, ఆర్.సి.సి. బిల్డింగు, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లిగూడెం మండలం వారు కోర్టు నుండి నోటీసులు వచ్చిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయించగలందులకు, శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసినందున, 2 టు 4 జె.డి.ఆర్స్ ఈ పత్రికా ప్రకటన ద్వారా పైన తెల్పిన కోర్టుకు **ది.16-10-2024వ తేదీన స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర్చుకోగలరు.** అట్లు గాని ఎడల మీరు అనగా 2 టు 4 జె.డి.ఆర్స్ పైన తెల్పిన కోర్టు ద్వారా వారి పరోక్షంగా తీర్మానించబడుదురని ఇందుమూలముగా మీకు తెలియపర్చడమైనది.

//శ్రీ కోర్టు వారి ఆర్డరుతో//

ఎస్.ఎన్.తాజుద్దీన్ బాబా,
డి.హెచ్.ఆర్. /వాది తరపు న్యాయవాది,
తాడేపల్లిగూడెం. — తాడేపల్లిగూడెం.
23-09-24. — సెల్: 9949014216